# ప్రజాజ్యోతి

## కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శుక్రవారం14 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:13




## నిరసన తెలుపు తే అరెస్టు చేయడం సరికాదు

02లో

- అభివృద్ధి పేరుతో. శిలాఫలకం గద్య కూర్చడమేంటి.
- మాజీ ఎంపీపీ. జెడ్పిటిసి. విమర్శ.

# యువశక్తితోనే దేశ ప్రగతి



- విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు
- 10 వేల మంది విద్యార్థులతో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు13 ప్రజా జ్యోతి;**

యువశక్తిని సద్వినియోగం చేసుకుంటే దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గురువారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారీ జెండా ర్యాలీని ఆయన ప్రారంభించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తిరంగా యాత్రలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మిగతా 2 లో

## చొప్పదండి పట్టణంలో ఘనంగా తిరంగా ర్యాలీ




**చొప్పదండి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా చొప్పదండి పట్టణంలో 200 మీటర్ల భారీ జాతీయ జెండాతో గురువారం తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం హాజరై ర్యాలీని విజయవంతం చేశారు.

మిగతా 2 లో

## గర్శకుర్తి మండలం ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం

- చేనేత హబ్ గా గర్శకుర్తిని తీర్చిదిద్దుతాం.
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర ఆగస్టు 13: (ప్రజా జ్యోతి)**

గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.

మిగతా 2 లో




## తీజ్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**కొనరావుపేట, ఆగస్టు.13(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం భూక్యా రెడ్డి, తండాలో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులతో కలిసి సంప్రదాయ తీజ్ ఉత్సవాల్లో పాల్గొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.



# యువశక్తితోనే దేశ ప్రగతి

మొదటిపేజీ తరువాయి

చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని విద్యార్థులు కదం తొక్కగా, ర్యాలీ దేశభక్తి నినాదాలతో హోరెత్తింది. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా వంటి కార్యక్రమాలు ప్రజల్లో దేశభక్తి, జాతీయ భావాలను మరింతగా పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. జాతీయ జెండా పట్ల గౌరవం, దేశం పట్ల ప్రేమ, సేవా భావాన్ని విద్యార్థుల్లో పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా భారత్ ఉందని, యువత ప్రతిభను సరైన మార్గంలో వినియోగించుకుంటే దేశం అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగుతుందని రాంచందర్‌రావు తెలిపారు. భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు విద్యా రంగంలోనూ అనేక సంస్కరణలు చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, యువత భవిష్యత్తుకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా మెడికల్ కళాశాలలు, యూనివర్సిటీలను విస్తరిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. భారీ సంఖ్యలో విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, గోమాస శ్రీనివాస్, గొట్టిముక్కల సురేష్‌రెడ్డి, నల్ల మనోహర్‌రెడ్డి, చందుపట్ల సునీల్‌రెడ్డి, బల్మూరి వనిత, మీస అర్జున్‌రావు, కందుల సంధ్యారాణి, చల్ల నారాయణరెడ్డి, పెంజర్ల రాకేష్, కావేటి రాజగోపాల్, ఊషణ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పట్టణంలో ఘనంగా తిరంగా ర్యాలీ

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమ ఇంచార్జిగా ఓ బి సి రాష్ట్ర నాయకుడు అడిచర్ల రాజు పాల్గొని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి, జాతీయ సమైక్యతా భావంతో జాతీయ జెండాకు గౌరవం ఇవ్వాలని, హర్ ఘర్ తిరంగా స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పట్టణ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు చొప్పదండి పట్టణ బీజేపీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్, 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 13వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్, జిల్లా యువమోర్చా అధ్యక్షులు సంగ నరేష్, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, చల్ల అనుష్, మంచికట్ల మల్లేష్, పెంచికల రమాదేవి, గంగు సంపత్, మనీష్ రెడ్డి, అమరగొండ తిరుపతి, అశోక్, గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, గుర్రం సమరసింహారెడ్డి, అనుకరి సాయి కృష్ణ, అర్ధవెల్లి శ్రీనివాస్, కోటగిరి ప్రశాంత్, ఎండి ఆసిఫ్, జాగిరి రాజేందర్, బొడిగె ఆదిత్య, రాజ్ కుమార్, శేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరసన తెలుపు తే అరెస్టు చేయడం సరికాదు.

మొదటిపేజీ తరువాయి

కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ఖాన్పేట్ గ్రామ సమీపంలో గల మద్దెల వాగుపై గత ప్రభుత్వం హాయంలో వేసిన శిలాఫలకం గద్దెను అభివృద్ధి పేరుతో కూల్చడాన్ని . నిరసన తెలిపితే .పోలీసులతో టీఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను నిర్దాక్షణంగా అరెస్టు చేయడానికి కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల. రెడ్డి ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్ యాదవ్. మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి. పలువురు నాయకులు.కార్యకర్తలతో గురువారం రోజున ఏర్పాటుచేసిన సమావేశంలో తీవ్రంగా ఖండించారు .శిలాఫలకం గద్య ధ్వంసం.చేసిన వారిని గుర్తించి వారిపై చట్ట రీత్యా కేసులు నమోదు చేసి. శిక్షించాలని డిమాండ్ చేశారు. బిడ్జి నిర్మించి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ .మరో 93 లక్షల నిధులు ఎందుకు మంజూరు చేశారో ఆ నిధులతో ఏ పని చేశారో చెప్పాలని వారు డిమాండ్. చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నిస్తే అరెస్టులతో నిర్బంధించడం సరికాదు అన్నారు . శిలాఫల్కా గద్దె కూల్చడంపై. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో. సర్పంచులు రమేష్ .రాజయ్య .మాజీ సర్పంచ్లు. గోనె శ్యామ్. దొమ్మటి శ్రీనివాస్ .టిఆర్ఎస్ నాయకులు .నిదానపురం దేవయ్య .సారంగపాణి. గొడుగు మల్లయ్య .శ్రీకాంత్. ఓడ్నాల శ్రీనివాస్. పుల్లూరి రాజమల్లు. టిఆర్ఎస్ నాయకులు .కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్శకుర్తి మండలం ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి

గురువారం గర్శకుర్తి గ్రామస్తులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గంగాధర ప్రజా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని దశాబ్ద కాలంగా గ్రామస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన సమయంలో తప్పకుండా గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. గర్శకుర్తి గ్రామాన్ని చేనేత హబ్ గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గర్శకుర్తికి ఆహ్వానించి ఇక్కడి చేనేత కార్మికులకు మరింత ఆర్థిక చేయూతనివ్వడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ రాజేశం,చిప్ప చక్రపాణి,దూస రాజమౌళి,అన్నాల్ దాస్ శ్రీనివాస్,కొలిపాక రాజు,మల్లికార్జున్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం ప్రజావాణి

రాయికల్,ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

మండల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి తెలిపారు. రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కొనసాగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం జారీ చేసిన +.ా.వీం.చీశీ.4, ాశ్రీఖఅఅఅఅస్త (ఎ) ఐవజూఖతీఎవత్, తేదీ 04.08.2026 మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులను సంబంధిత అధికారులకు నేరుగా అందజేయవచ్చని చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు హాజరై వినతులను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.మండల ప్రజలు ప్రజావాణి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వేములవాడఅర్బన్,మండలంలో ఘనంగా తిరంగాయాత్ర



వేములవాడ,ఆగస్టు,13:ప్రజాజ్యోతి.

వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ కార్యాలయం నుంచి జాతీయ జెండాలతో ప్రారంభమైన బైక్ ర్యాలీ కొడిముంజ, శభాష్‌పల్లి, చింతలఠాణ గ్రామాల మీదుగా నంది కమాన్ చౌరస్తా వరకు సాగింది.ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు జాతీయ ఐక్యతను చాటే విధంగా ఈ తిరంగా యాత్రను నిర్వహించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. జాతీయ జెండాలతో బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల రాజవ్వ, మండల ఉపాధ్యక్షులు ఎరుగొక్కుల రమేష్, తిప్పరవేణి రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గోనె భాస్కర్, ఆరేపల్లి ఉపసర్పంచ్ సిల్వేని ప్రశాంత్, మండల కార్యదర్శులు సంజీవ్ రెడ్డి, బూర శేఖర్, సీనియర్ నాయకులు సురువు వెంకట్, కొమిరె అంజన్న, చల్ల నర్సయ్య, పోచంపల్లి భాను, నర్సింగోజు శంకర్, పెరంగని మల్లేశం, గుగ్గిళ్ల చంద్రశేఖర్, బూత్ అధ్యక్షులు చింతకుంట నర్సయ్య, కంసాని రాము, తుమ్మల సాయిర్నాథ్, గాండ్ల తిరుపతి, ఎడ్ల హరీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---



# మొలంగూర్ టు నల్లవెంకయ్య పల్లె డాంబర్ రోడ్ మధ్యలోనే నిలిచిపోయింది

## -10 గ్రామాల ప్రజలు అవస్థలు వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్

శంకరపట్నం: ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ నుంచి నల్ల వెంకయ్య పల్లె మీదుగా కేశవపట్నం కు వెళ్లే డాంబర్ రోడ్డు పనులు గత కొన్ని సంవత్సరాలుగా మధ్యలోనే ఆగిపోయాయి. ఈ రోడ్డు ద్వారా గ్రామాలతో పాటు చుట్టుపక్కల 10కి పైగా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు మొదలుపెట్టినా, కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయకుండా వదిలేశాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### ప్రస్తుత రోడ్డు పరిస్థితి

మొలంగూర్ నుంచి సగం వరకు పాత డాంబర్, పెద్ద పెద్ద గుంతలు నల్ల వెంకయ్య పల్లె మధ్యలో పనులు సగంలో ఆగిపోయాయి, మట్టి రాళ్లు కేశపట్నం ఎక్స్ రోడ్ వరకు రోడ్డు పనులే జరగలేదు వర్షాకాలంలో బురదతో ఎండాకాలంలో దుమ్ముతో ప్రజలు నరకం చూస్తున్నారు. స్కూల్ కు వెళ్లే పిల్లలు, పాలు, కూరగాయలు తీసుకెళ్లే రైతులు, అంబులెన్స్ లు ఈ రోడ్డుపై ఇబ్బంది పడుతున్నాయి. నల్ల వెంకయ్య పల్లెకు చెందిన రైతులు మాట్లాడుతూ ఎన్నికలప్పుడు అందరూ రోడ్డు వేస్తామన్నారు. గెలిచిన తర్వాత ఎవరూ ఇటువైపు చూడటం లేదు. రాత్రి వేళ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు:మిగిలిన రోడ్డు పనులను వెంటనే పునఃప్రారంభించాలి.నాణ్యమైన డాంబర్ రోడ్డు వేయాలి.=&దీ జుజు, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే గారు స్వయంగా పరిశీలించి నిధులు విడుదల చేయాలి.10 గ్రామాల ప్రజలు తొందరగా పూర్తి చేయాలని కోరారు.

---

# కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా సి పి ఐ పాదయాత్ర

ఇల్లంతకుంట ఆగస్టు 13(ప్రజా జ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు బ్రిడ్జి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మంద అనిల్ కుమార్, సావనపెల్లి మల్లేశం ఆధ్వర్యంలో గురువారం రోజు ప్రజా చైతన్య ప్రచార పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ హాజరైనారు ఈ సందర్భంగా మంద సుదర్శన్ మాట్లాడుతూ ఆగస్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచారం పాదయాత్రలకు సిపిఐ పిలుపునిచ్చిందనీ ఈ పాదయాత్రలు 2026 సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరగబోయే “బద్లావ్ జరూరీ హై“ ( మార్పు అత్యవసరం) ర్యాలీలతో ముగుస్తాయని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగు ఈ పాదయాత్రలను సెప్టెంబర్ 1న మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ పిలుపులో భాగంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలనీ. సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తేవాలనీ. అలాగే పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధత కల్పించాలనీ. ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలి. మహిళా రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించాలన్నారు. బ్యాలెట్ పేపరు పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనీ అలాగే దళిత ఆదివాసీలపై దాడులను నిలిపివేయాలి. మహిళలలకు రక్షణ కల్పించి. నేడు భారతదేశంలో ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉంది నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ దశబ్దం క్రమంగా ఆందోళన నిరషా మరియు పెరుగుతున్న కష్టాలకు దారి తీసింది ఎన్నికల సందర్భంగా బిజెపి అభివృద్ధి ఉపాధి సంక్షేమం సుపరిపాలన మరియు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది కానీ దానికి బదులుగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం భరించలేనీ ద్రవ్యోల్బణం ధరల పరుగుదల విస్తరిస్తున్న అసమానతలు బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంచించుకుపోతున్న ప్రజాస్వామ్యం మరియు ప్రభుత్వం సామాజిక లను ఉద్రిక్తలను



ఏరుకుంటుంది అయినాప్పటికీ మోదీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలని కోరినప్పుడల్లా ఈ చర్చను ఇతర అంశాల వైపునకు మళ్లిస్తున్నారు సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తున్నారు మత విద్వేషాలతో యువతను ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాలం గడుపుతున్న పరిస్థితి ఉందన్నారు. మొన్నటికి మొన్న నీటి పరీక్ష పేపర్ లింకుతో దేశమంతటా విద్యార్థులు ఆందోళనలతో జంతర్ మంతర్ వద్ద విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని అలుపెరుగని పోరాటాలు చేస్తున్న విద్యార్థులపై దాడులు నాటి చార్జీలతో భయభ్రాంతులకు గురిచేసిన మూడు ప్రభుత్వానికి భవిష్యత్తులో తగిన గుణపాఠం ఈ దేశ ప్రజలు మహిళలు యువత విద్యార్థులు బుద్ధి చెప్తారని తెలియజేశారు. అలాగే భారత రాజ్యాంగాన్ని మార్చడం కొరకు మోడీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు భూంపెల్లి భూమిరెడ్డి, కాదురు మొండయ్య, పెండెల అధిత్య, గుంటి బక్కయ్య, గుంటి తిరుపతి, రాజయ్య, దొమ్మరి కనకయ్య, కోల వెంకటయ్య, గొట్లముక్కుల రాజయ్య, చిగుర్ల అనీల్, తోట్ల రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా జాతీయ జెండాల పంపిణీ

**గంభీరావుపేట ఆగస్టు 13 (ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం బిజెపి సీనియర్ నాయకులు సర్వోత్తమ్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇంటింటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు ఇంటిపై జెండా ఎగురవేయాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని, ప్రజలను కోరారు.



# గుండి చెరువులు నింపాలని వినతి....

**రామడుగు, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**

రామడుగు మండలంలోని గుండి గ్రామంలోని చెరువును ఎల్లంపల్లి పైపులైన ద్వారా నింపాలని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గోపాల్రావుపేట గ్రామస్తులు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ చెరువే ఆధారంగా పంటలు పండించుకున్న రైతులు చాలామంది ఉన్నారని చెరువులు నింపడం వల్ల వందల ఎకరాలు సాగు చేసే ఆస్కారం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# జంతర్,మంతర్,లోజర్నలిస్టుల ధర్నాకు కేంద్రంస్పందన టీ.డబ్ల్యూ.జే.ఎఫ్,వినతిపై చ ర్యలు ప్రారంభం

## - ప్రెస్,కౌన్సిల్‌కుకేంద్రసమాచార,ప్రసారాల శాఖ లేఖ

**వేములవాడ,ఆగస్టు,13:ప్రజాజ్యోతి.**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ.డబ్ల్యూ. జే.ఎఫ్) ఆధ్వర్యంలో జూలై 27న ఢిల్లీలోని జంతర్ మంతర్ లో నిర్వహించిన జర్నలిస్టుల ధర్నా పై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా అనం తరం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన వినతిపత్రం పై చర్యలు ప్రారంభమయ్యాయి. జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, చట్టపర మైన రక్షణ తదితర అంశాలపై టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన మంత్రి కార్యాలయానికి వినతిపత్రం సమర్పించింది. ఈ వినతి పత్రంలో అక్రెడేటెడ్ జర్నలిస్టులకు 50 శాతం రైల్వే ఛార్జీ రాయితీ, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ పునరుద్ధర ణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యకు చట్టపరమైన పరిష్కారం, స్వతంత్ర నేషనల్ మీడియా కమిషన్ ఏర్పా టు, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించడం/సవరణలు చేయడం, జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం, ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా ఉద్యోగులకు రక్షణ, కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు, జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం తదితర డిమాండ్లను కేంద్రం దృష్టికి తీసు కెళ్లారు. ఈ వినతిపై పి.ఎం.ఓ.పి .జి /ఇ/2026/0139147 నంబరుతో జూలై 28న ఫిర్యాదు నమోదు కాగా, సం బంధిత అంశాన్ని పరిశీలించేందుకు మీడియా యూనిట్ సెల్×కి బదిలీ చేసినట్లు రిజిస్ట్రేషన్ వివరాల్లో నమో దైంది. మరో కీలక పరిణామంగా, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుంచి 2026 ఆగస్టు 8న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కార్యదర్శికి అధికారిక లేఖ జారీ అయింది. టీడబ్ల్యూజేఎఫ్ తరఫున సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సమర్పించిన ఫిర్యాదు ను ప్రస్తావిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, సేవా పరిస్థితులు, చట్టపరమైన రక్షణ, సామాజిక భద్రత, కార్మికహక్కులకు సంబంధించిన అంశాలపై తగిన చర్యలు తీసుకుని, ఫి ర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కేంద్ర మంత్రిత్వ శాఖ కోరింది. తమ విజ్ఞప్తి మేరకు రైల్వే రాయితీ విషయం పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా స్పందించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం జర్న లిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు.

# పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

**వేములవాడ,ఆగస్టు,13:ప్రజాజ్యోతి.**



బిజెపి అధ్యక్షులు రాపల్లి.శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ కార్యక్రమం తిప్పాపురం హనుమాన్ టెంపుల్ నుండి బస్ స్టేషన్ మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయుని నరనరాన దేశభక్తి ఇమిడించేలా గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మనమందరం కూడా ప్రతి ఇంటిపై స్థిరంగా జండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో భాగంగా ప్రతాప రామకృష్ణ తో కలిసి పలు స్కూలు పిల్లలకు జాతీయ జెండా అందించడం జరిగింది ఈ సందర్భంగా ప్రతాప.రామకృష్ణ మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల ఫలితం 80 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసి జాతీయ భావాన్ని తెలియ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథి గా లింగంపల్లి శంకర్, పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్ కౌన్సిలర్స్,మైలారం. శ్రీనివాస్, ముత్యం,వంగల. శ్రీనివాస్, నాయకులు, రేగుల. శ్రీకాంత్ మామిండ్ల. లక్ష్మీరాజ్యం,పిన్నింటి. హనుమాన్లు, గుడిసె. మనోజ్, వాసం. మల్లేశం,బిల్లా కృష్ణా హరి,వివేక్ రెడ్డి,కటకం. శ్రీనివాస్, జవ్వాజి. శేఖర్,నేరెళ్ళ. సాయి,కిరణ్, జగన్నాథం శ్రీనివాస్, పొలస. రాజేందర్ హరీష్,సాయి కిరణ్, లాలా. శేఖర్,పల్లెపు. లక్ష్మణ్, న్యాత. మహేశ్, శివ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తాసిల్దార్ కార్యాలయం వద్ద హమాలీ యూనియన్ ధర్నా

**చొప్పదండి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి తాహసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మండల హమాలీ యూనియన్ గురువారం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి గంగిపల్లి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి ఆచరణలో విఫలమైందని విమర్శించారు. హమాలీ కార్మికులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని, పింఛన్ సౌకర్యం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తాహసిల్దార్ నవీన్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. హమాలీ కార్మికులు అనేక సంవత్సరాలు నుండి ఎగుమతులు దిగుమతులు పనిచేస్తున్నారని కానీ వారికి ఎలాంటి బెనిఫిట్స్ ప్రభుత్వం నుండి రావడం లేదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి రెండు సంవత్సరాల 8 నెలలు గడుస్తున్నాడని ఇంతవరకు తమ సమస్యల పరిష్కారం కాలేదని విమర్శించారు. 55 సంవత్సరాలు దాటిన హమాలి కార్మికులందరికీ రు.6000 పింఛన్ ఇవ్వాలని, ఇండ్లు లేని హమాలీ కార్మికులకు ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన హమాలి కార్మికులకు 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మావురం శ్రీనివాస్, మండల శేఖర్, కనకయ్య ,సత్తయ్య పాల్గొన్నారు.

# బిజెపి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా తీగల జయశ్రీ నియామకం

**- నియామక పత్రం అందజేసిన మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ,**


కొనరావుపేట,ఆగస్టు.13(ప్రజాజ్యోతి)



కోనరావుపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, బిజెపి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా తీగల జయశ్రీని నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ మహిళలను పెద్ద సంఖ్యలో పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములు చేస్తానని జయశ్రీ తెలిపారు. పార్టీ బలోపేతానికి మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, చీకటి మధు, సోషల్ మీడియా కన్వీనర్ లంబ వేణు, సీనియర్ నాయకులు చల్ల జితేందర్ రెడ్డి, తీగల రవీందర్ గౌడ్, గోట్టే మహేశ్వరి, పొన్నం లక్ష్మీ, చౌటుపల్లి సరళ, పొన్నం మహేష్, పిల్లి వెంకటేష్, చౌటపల్లి వెంకటి, మోత్కు భాను, అజయ్,గణేష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లు కూడా ఇవ్వాల్సిందే

ఇల్లందకుంట, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన 420 హామీల్లో భాగంగా వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లను కూడా వెంటనే అమలు చేయాలని ఇల్లందకుంట మండల బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వివిధ రకాల పెన్షన్లను పెంచి ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే రెండున్నరేళ్లు గడిచినా పెన్షన్ల పెంపుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. ముఖ్యంగా వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్ల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం అన్యాయమన్నారు.ఇటీవల ప్రభుత్వం పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రకటించినప్పటికీ, మీ-సేవ కేంద్రాలకు వెళ్లిన వృద్ధులు, బీడీ కార్మికులకు దరఖాస్తు చేసుకునే ఆప్షన్ సైట్‌లో కనిపించడం లేదని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌లోనూ వృద్ధాప్య, బీడీ కార్మికుల వివరాల నమోదుకు ప్రత్యేక కాలమ్ లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారా? లేదా? సైట్‌లో ఆప్షన్ కనిపించకపోవడానికి సాంకేతిక సమస్య ఏమైనా ఉందా? అనే విషయాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని పవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఆగస్టు 15 నుంచి పెన్షన్లను పెంచి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వృద్ధులు, బీడీ కార్మికులకు కూడా పెంచిన పెన్షన్ అందించాలని కోరారు. హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మట్ట పవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఆసుపత్రులు నిబంధనలు పాటించాల్సిందే

**- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ తప్పనిసరి: డీఎంహెచ్‌వో డాక్టర్ వై. పవిత్ర**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 13 ప్రజా జ్యోతి:

జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, పాలీక్లినిక్‌లు, డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు, డెంటల్, ఐ ఆసుపత్రులు, ఫిజియోథెరపీ కేంద్రాలు, యునాని, హోమియోపతి, సిద్ధ, యోగా, నేచురోపతి తదితర వైద్య సంస్థలు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ వై. పవిత్ర ఆదేశించారు.గురువారం పెద్దపల్లి పట్టణంలోని నిత్య డయాగ్నస్టిక్స్ సెంటర్, శ్రీకృష్ణ హాస్పిటల్‌లను డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిత్య డయాగ్నస్టిక్ సెంటర్‌లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి సమాచారాన్ని పరిశీలించిన అనంతరం నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రతి ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను స్పష్టంగా ప్రదర్శించాలని, వైద్య సేవలకు సంబంధించిన ఫీజుల వివరాలు, అందిస్తున్న సేవలు, సిబ్బంది వివరాలను ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం జూన్ నెలలో ఆసుపత్రికి సంబంధించిన వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు.రోగులకు వారి వ్యాధి, చికిత్సకు సంబంధించిన వివరాలను వారికి అర్థమయ్యే భాషలో తప్పనిసరిగా వివరించాలని, చికిత్సకు అయ్యే ఖర్చును ముందుగానే తెలియజేయాలని సూచించారు. రోగుల హక్కులు, బాధ్యతలకు సంబంధించిన సమాచారంతో బోర్డులను ప్రతి ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు నోటిఫైయబుల్ వ్యాధులకు సంబంధించిన వివరాలను ప్రతి నెలా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, పీసీపీఎన్‌డీటీ యాక్ట్‌కు విరుద్ధంగా ఆసుపత్రులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో హెచ్చరించారు.

# హర్ ఘర్ తిరంగా దేశభక్తి నినాదాలతో హోరెత్తిన శంకరపట్నం,

శంకరపట్నం,ఆగస్టు13(ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండలంలో స్ఫూర్తికి చిహ్నమైన మువ్వన్నెల పండుగ ను శంకరపట్నం లో అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగు అనిల్ ఆధ్వర్యంలో తాడికల్ గ్రామం నుండి కేశవపట్నం బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు త్రివర్ణ పతాకాన్ని ఉత్సవంగా సాగిన ఈ ర్యాలీలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారూ. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు చేతిలో జాతీయ జెండాలు పట్టుకుని భారత్ మాతా కీ జై వందేమాతరం జై హింద్ నినాదాలతో గ్రామ ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగు అనిల్ మాట్లాడుతూ మువ్వన్నెల జెండా మన ఆత్మగౌరవానికి చిహ్నం. ప్రతి ఇంటా తిరంగా ఎగరాలి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుని యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగు అనిల్ బిజెపి నాయకులు యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బూత్ అధ్యక్షుని అంతిమయాత్రలో జిల్లా బిజెపి అధ్యక్షుడు మల్లేశం

చొప్పదండి, ఆగస్టు 13 ( ప్రజాజ్యోతి):

చొప్పదండి మండలం ఆర్నకొండ లోని 129వ బూత్ అధ్యక్షుడు, 12 వ వార్డు సభ్యుడు కుక్కల అంజయ్య అనారోగ్యంతో మరణించగా అంతిమ యాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొగిలి మహేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బత్తుల లక్ష్మీనారాయణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, చొప్పదండి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ కుమార్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ గొల్లగట్టయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ సారయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం, మండల కార్యదర్శి కాగిత సాయి, సోషల్ మీడియా మండల కన్వీనర్ గుండె వెంకటేష్ ,బూత్ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, చాతర్ల శ్రీనివాస్, జక్కుల అంజయ్య ,ఫాలోజు వెంకటరమణ, దుసంత్ రెడ్డి, గుంట ఐలయ్య, ఒరుగుల తిరుపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజా సంక్షేమానికే ప్రథమ పీఠం

## - పలు వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు, కమిషనర్ తో కలిసి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, పుల్కం. రాజు



**వేములవాడ,ఆగస్టు,13:ప్రజా జ్యోతి.**

వేములవాడ పట్టణంలో రూ. 4.20 కోట్లతో ప్రారంభమైన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు అత్యంత పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆదేశించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని 12, 13, 15, 25వ వార్డులలో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్లు , మున్సిపల్ కమిషనర్, అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని, నిర్మాణ నాణ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో పట్టణ ప్రజలకు డ్రైనేజీ, రోడ్ల పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పలు వార్డుల్లో చాలాకాలంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు లేక వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు, వాహనదారులు పడుతున్న అవస్థలను స్వయంగా గుర్తించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా రూ. 4.20 కోట్ల నిధులను మంజూరు చేయించి, పట్టణ సమగ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షపాతిగా నిలుస్తుందని, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని కొనియాడారు. కేవలం పథకాలకే పరిమితం కాకుండా, ప్రజల రోజువారీ జీవన ప్రమాణాలను పెంచే మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.పట్టణంలోని ప్రతి వార్డునూ మోడల్ వార్డుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నామని, ఎక్కడా నిధుల కొరత లేకుండా చూస్తున్నామని చెప్పారు. కాంట్రాక్టర్లు పనుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని, నిర్ణీత గడువులోగా నాణ్యతతో కూడిన నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పట్టణంలో జరుగుతున్న ఈ బృహత్తర అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు కూడా భాగస్వాములై, పనుల పర్యవేక్షణలో సహాయపడుతూ మున్సిపల్ పాలకవర్గానికి, యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, వార్డు కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, మూడపల్లి నీలమ్మ, ఏఈ అనన్య, టీవో అన్వేష్, సిబ్బంది, నాయకులు, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# మాలల మహా ధర్నాను విజయవంతం చేయండి

## రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ ఎలుక దేవయ్య

**తిమ్మాపూర్, ఆగస్టు 13( ప్రజాజ్యోతి ):-**

జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ర్యాకం శ్రీరాములు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ కాల్వ నరేష్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ ఎలుక దేవయ్య మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ ఆదివారం దుబ్బాక నియోజకవర్గంలోని పట్టణ కేంద్రం లో జరగనున్న మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుతెలిపారు.బెజ్జంకి మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం వద్ద హలో మాల చలో దుబ్బాక కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగినది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలల జనాభా తక్కువ చూపిస్తూ రోస్టర్ విధానం తో మాలలకు మాల ఉప కులాల కు అన్యాయం,జరిగింది రాష్ట్ర ప్రభుత్వం రోస్టర్ విధానాన్ని పునః సమీక్షించాలని ఏబీసీడీ వర్గీకరణ,రోస్టర్ విధానం తదితర అంశాల వల్ల మాలలకు జరుగుతున్న నష్టాన్ని నిరసిస్తూ ఈ మహాధర్నా చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాగుల నరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల శేఖర్ బాబు,దామర శంకర్, రాజ మహేందర్,మాశం బాబు,సంఘం మధు,రాకమ ఆంజనేయులు, రమేష్,సాయి, దొంతుల రాయమల్లు, తిరుపతి,చంద్రయ్య, లక్ష్మణ్,యాస బాబు ,జతనం శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి: ఏఓ శ్రీనివాస్

**గంగాధర ఆగస్టు 13: (ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం ఒద్యారం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయాధికారి ఆర్. శ్రీనివాస్ హాజరయ్యారు. వ్యవసాయాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ .. వర్షాభావ పరిస్థితులు, ఎల్నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో గర్శకుర్తి క్లస్టర్ ఏఈఓ గోపీచంద్, సర్పంచ్ చౌడబోయినా ఉమ, గ్రామ ప్రజాలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కలిస పూజ కార్యక్రమం...

**రామడుగు, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**



మండలంలోని షానగర్, పందికుంటపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో గురువారం శ్రీరామ హృదయ కలిస పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి 70 తిరునక్షత్ర మహోత్సవాలను పురస్కరించుకొని గ్రామాలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని నిర్వహించే ఈ కార్యక్రమం గ్రామంలో వీధిలో వైభవంగా ఊరేగించి అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ప్రతి ఇంటి నుంచి పూలు పళ్ళు గ్రామంలోని శ్రీరామ నామంతో కలశానికి బియ్యం సమర్పించడం జరిగింది. బియ్యం ప్రసాదాలు గ్రామంలోని అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షానగర్ గ్రామ సర్పంచ్ గునుకొండ శైలజ, పందికుంటపల్లి సర్పంచ్ దయ్యాల లత, కిష్టాపూర్ సర్పంచ్ వేల్పుల మధు, శ్రీరామ కలిశా రామడుగు మండల బాధ్యులు, వెలిచల మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్రావు, మాజీ సర్పంచులు సైండ్ల నర్సింగ్, గునుకొండ అశోక్ కుమార్, దయ్యాల లత, మాజీ ఎంపిటిసి లు సైండ్ల సువర్ణ, కటకం రాజిరెడ్డి, దయ్యాల వీరమల్లు, చిరుత అంజయ్య, సైండ్ల తిరుపతి, పర్లపెల్లి సురేష్, కొత్త అనిల్, పెంటి శంకర్, జంగిలి రాజిరెడ్డి , బిర్లా వినోద్, పురం శెట్టి లక్ష్మణ్, నిట్టి కనకయ్య, బైరి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు

# పార్టీ చూసి కాదు అర్హత చూసి సంక్షేమం ఇవ్వాలి

## - గట్టెపల్లి దీపక్ 8వ డివిజన్ యువజన అధ్యక్షుడు

**తిమ్మాపూర్ ఆగస్టు 13( ప్రజాజ్యోతి )**

కరీంనగర్ జిల్లా అలుగునూరు 8వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు గట్టెపల్లి దీపక్ మాట్లాడుతు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి అందేలా అమలు చేశాం కానీ ఇప్పుడు ప్రజల్లో వస్తున్న ప్రశ్న ఒక్కటే ప్రభుత్వ పథకాలు అర్హత ఆధారంగా అందాలా లేక పార్టీ పరిచయాలు, పార్టీ నాయకుల సిఫార్సుల ఆధారంగా అందాలా అనే విధంగా ఉందని ప్రభుత్వం అంటే ఏ ఒక్క పార్టీకి చెందినది కాదు ప్రజలందరిదీ.పథకాలు అంటే పార్టీ కార్యకర్తలకు మాత్రమే కాదు అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికిఅందాలి.ప్రజాస్వామ్యంలో పార్టీ వేరు ప్రభుత్వం వేరు కాదు అని తెలిపారు.ఎవరికి ఓటు వేశారన్నది కాదుఎవరికి అర్హత ఉందన్నదే ప్రమాణం కావాలి.8వ డివిజన్ ప్రజల తరపు డిమాండ్ ఒక్కటే ప్రజల హక్కులను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకుండా, ప్రతి అర్హుడికి సమానంగా ప్రభుత్వ పథకాలు అందించాలి అని పేర్కొన్నారు.



# పరామర్శ

**కోనరావుపేట, ఆగస్టు.13(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండల కేంద్రంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సోదరుడు దేవరకొండ మురళి, ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇందులో మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహాచారి, రాజయ్య, దశరథ రెడ్డి ,వంగపల్లి శ్రీనివాస్ ,కిషన్ ,తదితరులు ఉన్నారు.





# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

## -అదనపు కలెక్టర్ బి. రాములు

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -13 ప్రజా జ్యోతి:**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి శ్రీరాములు తెలిపారు.గురువారం అదనపు కలెక్టర్ బి శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను డీసీపీ రామ్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు మాట్లాడుతూ, ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా హాజరు అవుతారని అన్నారు . స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని అన్నారు. పెరేడ్ నిర్వహణ సంబంధించి చేస్తున్న రిహార్సల్స్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు
ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి .ప్రకాష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి చెట్ల పంపిణీ....

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు13 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచి ముత్యాల ప్రమీల బాలరాజ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మూడు మొక్కల చొప్పున పంపిణీ చేశారు .పర్యావరణాన్ని కాపాడాలని వర్షాకాలంలో ప్రతి వ్యక్తి చెట్లు నాటడం ద్వారా వాన రక్షణ, వాతావరణం కాలుష్యం కాకుండా కాపాడుతామని ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరూ చెట్లను కాపాడే బాధ్యత పౌర సమాజంపై ఉందని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో వచ్చే సర్పంచి వార్డు సభ్యులు పంచాయతీ సెక్రెటరీ అంగన్వాడి టీచర్లు ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# గొల్లపల్లి పాఠశాలలో మాక్ఎలక్షన్...

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 13 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల గొల్లపల్లి జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేత సాధారణ ఎన్నికల నియమావళి పట్టికలతో పాఠశాలలో మాక్ ఎన్నికలు నిర్వహించారు ప్రత్యక్ష ఓటింగ్ విధానం ద్వారా పదో తరగతి విద్యార్థులు కార్తీక్ హెడ్ బాయ్ గా త్రిపుర హెడ్ గర్ల్ విద్యార్థులు ఎన్నుకున్నారు. ఎన్నికైన హెడ్ బాయ్ మరియు హెడ్ గార్లను ప్రధానోపాధ్యాయులు మురళీధర్ ప్రమాణ స్వీకారం చేయించారు విద్యార్థులు ఓటింగ్ సరళని ఇష్టంగా పరిశీలించారు.



# రాచర్ల గుండారంలో తీజ్ పండుగ....

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 13( ప్రజాజ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారంలో గ్రామ సర్పంచ్ మూడవ సరోజ చంద్రనాయక్ బంజారా ఆడపడుచులతో కలిసి తీజ్ పండుగను జరుపుకున్నారు .బంజారా సమాజంలో తీజ్ పండుగ సాధారణంగా తొమ్మిది రోజులపాటు సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తారు .తీజ్ పండుగలో బంజారా మహిళలు యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

శుక్రవారం14 ఆగస్టు 2026



# ఉప్పర మల్యాలలో ఎంఆర్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**గంగాధర ఆగస్టు 13: (ప్రజా జ్యోతి)**

ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన కమిటీల నూతన నిర్మాణంలో భాగంగా గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామంలో గురువారం నూతన్ కమిటీను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా గంగాధర మండల ఇన్చార్జ్ చిలుముల రాజయ్య మాదిగ, మండల మాజీ అధికార ప్రతినిధి దోమకొండ అనిల్ కుమార్, జిల్లా నాయకుడు దోమకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ మేరకు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సముద్రాల శివరామకృష్ణ మాదిగ, అధికార ప్రతినిధిగా బంద్రకంటి మహేశ్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా దాసరి రాజు మాదిగ, చిలుముల పర్సయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా మానాల ఎల్లయ్య, సముద్రాల మొగిలి, సముద్రాల అంజయ్య, కోశాధికారిగా బంద్రకంటి మధు మాదిగ, ముఖ్య సలహాదారులుగా లంకదాసరి చంద్రయ్య, దోమకొండ సుధాకర్, లంకదాసరి మొండయ్య, మానాల శంకరయ్య ,సహాయ కార్యదర్శులుగా లంకదాసరి రాజు, మానాల రామస్వామి, దోమకొండ సంజీవ్, సముద్రాల లచ్చయ్య, కత్తెరపాక నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా దాసరి ఎల్లయ్య, దోమకొండ రమేష్, లంకదాసరి లచ్చయ్య, దోమకొండ అంజయ్య, దాసరి అంజయ్య ఎన్నికయ్యారు.

# జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 13 ప్రజా జ్యోతి:**

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వీడియో జర్నలిస్టు పంది కుమార్ తండ్రి పంది వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పెద్దపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తోటి జర్నలిస్టులు మృతుని నివాసానికి వెళ్లి వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ దుఃఖ సమయంలో ఆ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రెస్ క్లబ్ తరపున రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు: అంకరి ప్రకాష్, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, టెంజూ జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ రమేష్, లైశెట్టి రాజు, కేతిరెడ్డి పవన్ రెడ్డి, ఇజ్జగిరి వెంకటేష్, శేఖర్, గంట రవి, మూల శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# పైడిమర్రిజీవితాన్నిపాఠ్యాంశంగా చేర్చడం హర్షణీయం

## విక్కుర్తి.లక్ష్మీనారాయణ,ప్రధానోపాధ్యాయుడు

**వేములవాడ,ఆగస్టు,13:ప్రజాజ్యోతి.**




'భారతదేశం నా మాతృభూమి' ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు 38వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో పైడిమర్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " జాతీయ గీతం, జాతీయ గేయాలను ఎవరు రచించారని విద్యార్థులను అడిగితే.. ఠక్కున సమాధానం చెప్తారని, ఆ రచయితలకు చరిత్రలో సముచిత స్థానం లభించిందని, ప్రతిజ్ఞ రచయిత ఎవరని అడిగితే మాత్రం కొందరే సమాధానం చెప్తారని, పైడిమర్రి జూన్ 10, 1916 లో నల్లగొండ జిల్లా అన్నెపర్తి గ్రామంలో జన్మించారని, పలు భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి వెట్టిచాకిరి, భూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా పలు రచనలు చేశారని, ఆయన తన 18వ ఏటనే 'కాలభైరవుడు' కలం పేరుతో ఓ నవల రాశారని, 'ఉషస్సు కథలు' కథా సంపుటిని రచించారని, దేవ దత్తుడు, తులసీదాస్, త్యాగరాజు మొదలైన పద్య కావ్యాలు, బ్రహ్మచర్యం, గృహస్థ జీవితం, స్త్రీధర్మం, ఫిరదౌసి, శ్రీమతి అనే నాటకాలు రాశారని, అనేక అనువాద రచనలు చేశారని, 1945- 46 సంవత్సరాల్లో నల్లగొండలో నిర్వహించిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభల్లో ప్రముఖ పాత్ర వహించారని, ప్రతిజ్ఞను పైడిమర్రి 1962లో రచించారని, దాన్ని చదివి ఉప్పొంగిపోయిన సాహితీవేత్త తెన్నేటి విశ్వనాథం, నాటి విద్యాశాఖ మంత్రి పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లారని, తరువాత బెంగుళూరు లో నిర్వహించిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశంలో ఈ రచనను జాతీయ ప్రతిజ్ఞ గా ఆమోదించారని, 'భారతదేశ నా మాతృభూమి' అంటూ సాగే ప్రతిజ్ఞ (జనవరి 26, 1965 నుంచి) దేశంలోని ప్రతి పాఠశాలలో రేపటి పౌరుల గుండెల నిండా దేశభక్తిని పాదుకొల్పుతున్నదని, పైడిమర్రి పేరు అంతగా ప్రాచీరంలో లేకపోవడం పెద్ద చారిత్రక తప్పిదం గా నేటితరం రచయితలు, మేధావులు గుర్తించారని, ఎలికట్టి శంకర్రావు 2011లో 'ప్రతిజ్ఞ పద శిల్పి పైడిమర్రి'అనే పేరుతో ప్రత్యేక సంచికను ప్రచురించారని, పైడిమర్రి జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని జనవిజ్ఞాన వేదిక డిమాండ్ చేసిందని, ఫలితంగా 6వ, తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో పైడిమర్రి జీవిత చరిత్రను పొందుపర్చారని,దేశానికి 'ప్రతిజ్ఞ'ను అందించిన పైడిమర్రిని సముచితంగా గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పైడిమర్రి జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చడం హర్షణీయమని" పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభి వృద్ధిధ్యేయంగా. ప్రభుత్వం పని చేస్తుంది






## - ప్రభుత్వ విప్ప చింతకుంట విజయ రమణారావు.



కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతే దేశం అభివృద్ధి చెందుతుందని మారుమూల గ్రామాల అభివృద్ధి ద్వేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్పు చింతకుంట విజయ రమణారావు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .మండల పరిషత్ సమావేశం మందిరంలో. గురువారం రోజున సర్వసభ్య సమావేశాన్ని సర్పంచ్లతో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి అయిన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ. సర్పంచ్లు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మహిళల కోసం మహిళా భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తా అన్నారు. రవాణా సౌకర్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. విద్యుత్ సమస్య లేకుండా విద్యుత్ అధికారులకు సర్పంచులు సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తా అన్నారు .అనంతరం ఆసుపత్రిని పరిశీలించారు.ఈ కార్యక్రమం ముందు జాఫర్ ఖాన్ పేటలో నూతన బస్సు ప్రారంభించారు. సుమారు 35 లక్షల నిధులతో చేపట్టే. సిసి రోడ్లతోపాటు. పలు అభివృద్ధి పనులను. ఆయన ప్రారంభించారు ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ దేవకిదేవి .తహసిల్దార్ రాపల్లి రాముడు. పంచాయతీరాజ్ ఏఈ రమణారెడ్డి .వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి .సూపర్డెంట్ శ్రీధర్. ఏపీవో మంజుల. ఏపీఎం లవ కుమార్. విద్యుత్ ఏ ఈ శ్రీనివాస్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ. కోర్నాల్. ఏవో సంధ్య. వివిధ శాఖల అధికారులు. సర్పంచులు. తదితరులు పాల్గొన్నారు.

---

## సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా. బంగారి రమేష్

కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ బంగారి రమేష్. గురువారం రోజున సర్పంచుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ. సర్పంచుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తా అన్నారు. నా ఎన్నికకు కృషి చేసిన సర్పంచులందరికీ. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వాహన తనిఖీల్లో రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

మంథని, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):

మంథని మండలం పోతారం వద్ద వాహన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. తమకు అందిన సమాచారంతో గురువారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ 36 వై 4336 అనే నెంబర్ గల ఆటోలో తనిఖీ చేయగా బ్యాగుల్లో బియ్యం లభించాయన్నారు. ఆటో డ్రైవర్ ను విచారించగా మంథని చుట్టు పక్కల ప్రాంతాల్లో రేషన్ కార్డ్ లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపాడని చెప్పారు. తనది పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ అని చింతల నారాయణ అని చెప్పినట్లు తెలిపారు. పట్టుకున్న 3 క్వింటాళ్ల 20 కిలోల బియ్యాన్ని సీజ్ చేసి మంథని ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్చార్జికి అప్పగించినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

## ధైర్యసాహసాలతో బాలిక ప్రాణాలు కాపాడిన యువకులను

### - సన్మానించిన ఏసీపీ రమేష్




మంథని, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):

బొక్కలవాగులో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతున్న బాలికను ధైర్యసాహసాలతో రక్షించిన బోయినిపేటకు చెందిన అంకం శేఖర్, ఆకుల అరవింద్లను గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ గురువారం అభినందించి సన్మానించారు.మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలవాగు వద్ద బోయినిపేటకు చెందిన పర్శవేన రాజు తన కుమార్తె అలేఖ్యతో కలిసి గొర్రెల మందను వాగు దాటించే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో జారిపడ్డాడు. తండ్రిని కాపాడేందుకు ప్రయత్నించిన అలేఖ్య కూడా నీటిలో మునిగిపోతూ కేకలు వేసింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న అంకం శేఖర్ వెంటనే స్పందించి నీటిలోకి దిగి అలేఖ్యను సురక్షితంగా బయటకు తీసుకొచ్చాడు. అప్పటికే ఆమె స్పృహ కోల్పోవడంతో శేఖర్, ఆకుల అరవింద్ కలిసి ప్రథమ చికిత్స అందించి ఆమెను స్పృహలోకి తీసుకువచ్చారు. అనంతరం అలేఖ్య తన తండ్రి కూడా నీటిలో మునిగిపోయినట్లు చెప్పడంతో ఇద్దరూ వాగులోకి దిగి రాజును బయటకు తీసుకొచ్చి ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రాజు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఆపద సమయంలో ప్రాణాలకు తెగించి బాలికను కాపాడటంతో పాటు ఆమె తండ్రిని రక్షించేందుకు ప్రయత్నించిన శేఖర్, అరవింద్ల ధైర్యసాహసాలను ఏసీపీ రమేష్ అభినందించారు. ఆపదలో ఉన్నవారిని మానవత్వంతో రక్షించేందుకు సమయస్పూర్తితో స్పందించడం అభినందనీయమని, వారి ధైర్యసాహసాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని ఏసీపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ సాగర్లు పాల్గొన్నారు.

---

## సర్పంచుల ఫోరం నూతన మండల అధ్యక్షుడు. బంగారి రమేష్ కు సన్మానం

### - వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,



కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ బంగారి రమేష్ గురువారం రోజున సర్పంచుల పోరం మండల అధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తో పాటు పలువురు గురువారం రోజున హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి రమేష్. జనగాం అన్వేష్ .రవి. తదితరులు ఉన్నారు.

# ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి

## - రైతుల్లో మరింత అవగాహన కల్పించాలి
## - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్

బ్యూరో, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి )

జిల్లాలో పెద్ద ఎత్తున ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ఆరుతడి పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పంటల వైపు వారిని ప్రోత్సహించాలని సూచించారు.గురువారం రాత్రి కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యామ్నాయ పంటలు, ఆరుతడి పంటల సాగుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గత సంవత్సరం ఆరుతడి పంటల సాగు విస్తీర్ణం, ప్రస్తుత సంవత్సరం సాగు చేసిన విస్తీర్ణం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.గత సంవత్సరం జిల్లాలో సుమారు 6 వేల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు కాగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 16 వేల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరుతడి పంటల సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు నిర్వహించి, ఆరుతడి పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.మొక్కజొన్న, వేరుశనగ, ఆయిల్‌పామ్‌తో పాటు కూరగాయలు, పండ్ల తోటల సాగుపై రైతులు ఆసక్తి చూపేలా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ సిబ్బంది పనిచేస్తూ, పంటల ఎంపిక నుంచి సాగు విధానాల వరకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, హుజురాబాద్ వ్యవసాయ అధికారి భూమ్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్‌తో పాటు పలువురు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## బిజెపి నార్త్ జోన్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి )

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా కరీంనగర్ నగరంలో భారతీయ జనతా పార్టీ నార్త్ జోన్ అధ్యక్షుడు పాదం శివరాజ్ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి- నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్ రావు హాజరై జాతీయ జెండా పట్టుకుని విద్యార్థులలో ఉత్సాహం నింపుతూ ర్యాలీని ముందుండి నడిపించారుతిరంగా ర్యాలీ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాల మీదుగా కోర్టు చౌరస్తా వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. చేతుల్లో త్రివర్ణ పతాకాలు చేతబూని, "భారత్ మాతా కీ జై", "వందేమాతరం" అంటూ విద్యార్థులు, నాయకులు నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ ప్రదర్శన సాగింది.అనంతరం కోర్ట్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం, ప్రతి ఒక్కరికి జాతీయభావం, దేశభక్తి స్ఫూర్తి లక్ష్యంగా ర్యాలీని చేపట్టినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ హార్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, బారీ అపర్ణ-జితేందర్, కో-ఆప్షన్ మెంబర్ చిగురు రవి, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పలువురు బిజెపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## గోశాలకు రూ.40 వేల పశుగ్రాసం చెక్కు అందజేత



కరీంనగర్ టౌన్, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి )

గిరిజా గోశాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మృత్యుంజయ మహాదేవాలయం గోశాల వ్యవస్థాపక చైర్మన్ పురాణం మహేశ్వరి శర్మ సారథ్యంలో నిర్వహిస్తున్న గోశాలకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నోరులేని మూగజీవాల పశుగ్రాసం కోసం రూ.40,000ల చెక్కును అందజేశారు.పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నల్ల లింగారెడ్డి తన శాఖ నిర్వహణ నుంచి రూ.40,000ల చెక్కును గోశాల నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, గోశాల నిర్వాహకులు, కార్యదర్శి చల్ల మోహన్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి సంఘ్యం లక్ష్మణరావు, పశుసంవర్ధక శాఖ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు మాట్లాడుతూ నోరులేని మూగజీవాల సంరక్షణ, వాటికి పశుగ్రాసం అందించేందుకు రూ.40,000ల ఆర్థిక సహాయం అందించిన అసిస్టెంట్ డైరెక్టర్ నల్ల లింగారెడ్డికి, పశు సంవర్ధక శాఖ ఉద్యోగులకు హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.గోవులు మనిషి జీవన విధానంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు. గోవుల ద్వారా పౌష్టికమైన పాలు, వ్యవసాయానికి ఉపయోగపడే సేంద్రియ ఎరువు తదితర అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని తెలిపారు. రైతులకు, వ్యవసాయానికి, సమాజానికి గోవులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు.ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా మనిషికి సేవ చేసే మూగజీవాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గోశాల నిర్వాహకులు పేర్కొన్నారు. నోరులేని జీవులకు ఆహారం, నీరు, వైద్యం, ఆశ్రయం అందించడం ద్వారా వాటి ప్రాణాలను కాపాడటం గొప్ప మానవతా సేవ అని తెలిపారు.గోవులను, నోరులేని మూగజీవాలను సేవించడం అంటే భగవంతుని సృష్టిని సేవించడమే. మూగజీవాల పట్ల దయ, కరుణ చూపి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి" అని గోశాల నిర్వాహకులు కోరారు.గోశాల నిర్వహణకు పశుగ్రాసం, వైద్యం, ఇతర అవసరాల కోసం దాతలు, ప్రజలు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయాన్ని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి




**కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 13(ప్రజాజ్యోతి)**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసి సీపీటీసీకి తరలించారు.విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందిఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రజనీకాంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బకాయిలు విడుదల కాక విద్యార్థులు కళాశాలల నుంచి సర్టిఫికెట్లు పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫాంలు అందకపోవడం దారుణమని రజనీకాంత్ అన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కొరతను పరిష్కరించడంతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని కోరారు. విద్యార్థులకు ఉదయం టిఫిన్ అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. కరీంనగర్ సైన్స్ కళాశాలలో సరైన తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కోరారు.విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చూపకపోతే రానున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ మానస, రాష్ట్ర కమిటీ సభ్యులు సంజన, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్, జిల్లా కమిటీ సభ్యులు సురేష్, రోహిత్, సందేశ్, రాకేష్, సన్నీ, మణికంఠ, జాన్సన్, రిషి, ఓంకార్, అభి, అర్ఫన్, నితిన్, నాయకులు సిరివెన్నెల, సాత్విక, హన్సిక, అమూల్య తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత పాఠశాలలో సందడిగా నమూనా ఎన్నికలు, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన

**ఎండపల్లి, ఆగస్ట్ 13, ప్రజా జ్యోతి**

ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నమూనా ఎన్నికలు (మాక్ ఎలక్షన్స్) నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.సాధారణ ఎన్నికల తరహాలో అభ్యర్థుల ఎంపిక, ప్రచారం, పోలింగ్, ఓట్ల లెక్కింపు చేపట్టారు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఓటు హక్కును స్వేచ్ఛగా, బాధ్యతగా వినియోగించుకోవాలని ప్రలోభాలకు గురికాకుండా అభ్యర్థుల గురించి తెలుసుకుని ఓటు వేయాలని అవగాహన కల్పిస్తూ,ప్రతి ఓటుకు ఉన్న విలువను విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు డి. రవీందర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్యంపై అవగాహన అవసరమన్నారు.బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో నమూనా ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# మున్సిపల్ నూతన శానిటరీ ఇన్‌స్పెక్టర్ కు ఘన సన్మానం

**మెట్‌పల్లి, ఆగస్టు13, ప్రజా జ్యోతి:**

మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్‌ను మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు, సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు లంక శ్రీకాంత్, బర్ల లక్ష్మన్ ఆధ్వర్యంలో సిబ్బంది సురేష్ నాయక్‌కు శాలువా కప్పి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు ముజీబ్, నరేష్, శేఖర్, నాయక్, అనిల్, శ్రీను, సంజీవ్, రాజేష్, రమేష్, అమర్, ప్రశాంత్, నిజాం, అశోక్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



# కొండగట్టులో సామాజిక పారిశుధ్య కార్యక్రమం

**కొడిమ్యాల, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):**

మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం కొండగట్టులో సామాజిక పారిశుధ్య, పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఆర్ఐ పరిశోధకురాలు,సాఫ్ సుత్ర సంస్థ అడ్వైజర్ డా. అనూజా రాయ్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో కొండగట్టు అంజనేయస్వామి ఆలయ పరిసరాలు, రహదారుల్లో పేరుకుపోయిన చెత్తను సుమారు 500 మంది విద్యార్థులు సేకరించి తొలగించారు. ప్రజలకు పరిశుభ్రత, చెత్త నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఆలయ ప్రాంగణంలో ఆధునిక ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి డా. అనూజా రాయ్ ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్. ప్రవీణ్‌కుమార్, డా. పి. సంగీత, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




# అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**కథలాపూర్, ఆగస్టు 13(ప్రజాజ్యోతి):**

మండలంలోని కథలాపూర్ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 17వ తేదీ వరకు కథలాపూర్ మోడల్ స్కూల్ వసతి గృహంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఏడో తరగతి ఉత్తీర్ణతతో పాటు వంట అనుభవం ఉన్న స్థానిక మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. దరఖాస్తుతో పాటు అటెస్టెడ్ విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు జత చేయాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9347973685 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా తీజ్ ఉత్సవాలు

**కొడిమ్యాల,ఆగస్ట్ 13,(ప్రజాజ్యోతి):**

మండలంలోని గంగారాం తండాలో తీజ్ ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. పెళ్లికాని యువతులు తొమ్మిది రోజులపాటు గోధుమలను బుట్టల్లో నాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తొమ్మిదో రోజు తీజ్ మొలకలను నిమజ్జనం చేశారు. బంజారా సంప్రదాయ పాటలు, నృత్యాలతో వేడుకలు సందడిగా సాగాయి.కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ నాయక్, తండా పెద్దలు, నాయకులు రెడ్డినాయక్, శంకర్‌నాయక్, తుకారాం నాయక్, అజ్మీరా రాజ్యనాయక్, శ్రీనివాస్‌నాయక్, సూర్యనాయక్, తిరుపతినాయక్, రాజేశం నాయక్, కిషన్‌నాయక్, సురేష్‌నాయక్,మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**మేడిపల్లి ఆగస్టు 13 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడ్ల లక్ష్మీ నర్సయ్య తండ్రి మృతి చెందడంతో కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి లాజర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముబిన్ పాషా, నాయకులు మార్గం నర్సారెడ్డి, ఉరుమడ్ల నర్సయ్య, ఎండి యూసుఫ్, కేతవేణి రాజేష్ నాయకులు పాల్గొన్నారు.





# ఎరువుల కొనుగోలులో ఆగని అదనపు వసూళ్లు ?

## - చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై విమర్శలు, - సమస్య పరిష్కరించాలని కోరుతున్న రైతులు

**ఎండపల్లి, ఆగస్టు 13, ప్రజా జ్యోతి**

ఎరువుల కొనుగోలులో కొందరు వ్యాపారులు రైతుల నుంచి అదనపు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనగా ఒక యూరియా బస్తా కేవలం 266 రూపాయలకే విక్రయించాల్సి ఉండగా 300 వసూలు చేస్తున్నారు,అదనంగా రైతుకు ఒక బస్తాకు 34 రూపాయలు భరించాల్సి వస్తుంది, కొందరు వ్యాపారులు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని విషయం రైతులు ఇప్పటికే సంబంధిత అధికారులకు పత్రిక కథనం ద్వారా సమస్యను వెలుగులోకి తెచ్చిన అదనపు వసూలు ఆగడం లేదని వాపోతూనే,అయినప్పటికీ ఎరువుల విక్రయ కేంద్రాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించకపోవడం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంటల సాగుకు ఎరువులు అత్యవసరం కావడంతో వ్యాపారులు అడిగిన అదనపు మొత్తాన్ని చెల్లించక తప్పడం లేదని,ఇప్పటికే సాగు పెట్టుబడులు పెరిగి ఇబ్బందులు పడుతున్న తమపై ఈ అదనపు భారం మరింత ఆర్థిక ఒత్తిడిని పెంచుతోందని వాపోతున్నారు.ఎరువుల ధరలు, నిల్వలు, విక్రయ




రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారుల మౌనం కారణంగా అదనపు వసూళ్లకు పాల్పడుతున్న వారికి అవకాశం గా మరకముందే,ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించేలా,అదనపు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

**కొడిమ్యాల,ఆగస్ట్ 13,(ప్రజాజ్యోతి):**

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే పీఆర్‌సీని ప్రకటించాలని పీఆర్‌టీయూటీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోయినిపెల్లి ఆనందరావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడేళ్లుగా పీఆర్‌సీ లేక ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, రాజమల్లయ్య, సదయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ జెండాతో బీజేపీ బైక్ ర్యాలీ

**కథలాపూర్, ఆగస్టు 13(ప్రజాజ్యోతి):**

కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మల్యాల మారుతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించడం, దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవడమే ర్యాలీ లక్ష్యమన్నారు. 2047 నాటికి భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాని మోదీ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గంగా భవాని రైస్ మిల్ పై విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు?

**మేడిపల్లి ,ఆగస్టు13 (ప్రజాజ్యోతి):**

మేడిపల్లి మండలం కొండాపూర్ శివారు లో రంగాపూర్ (బీమారం)పరిధిలో ఉన్న గంగా భవాని రైస్ మిల్ పై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.మిల్లులో భారీ





అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. అయితే, దాడులకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించడానికి అధికారులు నిరాకరించారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శుక్రవారం14 ఆగస్టు 2026



# సాదా బైనామాకు రూ.50 వేలు డిమాండ్.. రూ.30 వేలు నొక్కుతూ ఏసీబీకి చిక్కిన బీర్‌పూర్ ఆర్ఐ రాహుల్!

- తహసీల్దార్ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారుల మెరుపు దాడి
- రూ.40 వేలకు డీల్.. ముందస్తుగా నగదు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ బృందం
- సిర్పూర్ గ్రామ మహిళా బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన డీఎస్పీ మహేందర్ రెడ్డి

**బీర్ పూర్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):**

సామాన్యుల భూ సమస్యలను ఆసరాగా చేసుకుని అందినంత దండుకోవాలనుకున్న ఓ అవినీతి అధికారి ఎట్టకేలకు ఏసీబీ అధికారుల వలకు చిక్కాడు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ తహసీల్దార్ కార్యాలయం వేదికగా సాగుతున్న లంచాల పర్వానికి అవినీతి నిరోధక శాఖ అధికారులు బ్రేక్ వేశారు. రూ.30,000 లంచం తీసుకుంటూ బీర్‌పూర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గిరిధావర్ రాహుల్ గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.వివరాల్లోకి వెళ్తే.. బీర్ పూర్ మండలం సిర్పూర్ గ్రామానికి చెందిన ఓ మహిళా బాధితురాలికి చెందిన 12 గుంటల భూమి సాదా బైనామా ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. దీనికి సంబంధించిన రిపోర్ట్ రాయడం కోసం ఆర్ఐ రాహుల్ ఏకంగా రూ. 50,000 లంచం డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేనని బాధితురాలు ప్రాధేయపడడంతో, చివరకు రూ. 40,000లకు డీల్ కుదుర్చుకున్నాడు. ఇందులో భాగంగా సాదా బైనామా రిపోర్ట్ రాయడానికి ముందస్తుగా రూ. 30,000, ఆ తర్వాత పట్టా బుక్ చేతికి వచ్చాక మిగిలిన రూ. 10,000 ఇవ్వాలని సదరు అధికారి ఖరాకండిగా చెప్పాడు.లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితురాలు ఏసీబీ అధికారులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి నేతృత్వంలోని బృందం వ్యూహాత్మకంగా ప్లాన్ రచించింది. పథకం ప్రకారం గురువారం తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని బాధితురాలి ఇంటి వద్ద ఆర్ఐ రాహుల్ రూ. 30,000 నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేశారు. రసాయన పరీక్షలు నిర్వహించి లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, రాహుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడి అనంతరం బీర్‌పూర్ రెవెన్యూ కార్యాలయంలోని రికార్డులను పరిశీలిస్తూ అధికారులు ముమ్మర సోదాలు నిర్వహించారు. అవినీతికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు హెచ్చరించారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**కొడిమ్యాల, ఆగస్ట్ 13,(ప్రజాజ్యోతి):**


భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా మండల కేంద్రంలోని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్, కౌన్సిలర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, వన్ హాస్పిటల్ అధినేత మహేష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అల్లీపూర్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

- విద్యతోనే సామాజిక,ఆర్థిక అసమానతలు తొలగుతాయి
- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





**రాయికల్,ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.3.50 లక్షలతో ప్రహరీ గోడ, రూ.5 లక్షలతో కిచెన్ షెడ్, రూ.4 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం, గ్రామంలో రూ.6 లక్షలతో సీసీ రోడ్డు, రూ.4 లక్షలతో అంగన్‌వాడీ భవన మరమ్మతు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అల్లిపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగాసన, అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు ఎమ్మెల్యే వారిని అభినందించారు. అలాగే కిష్టంపేట మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేష్ తండ్రి స్మారకార్థం రాయికల్ లయన్స్ క్లబ్‌కు ఫ్రీజర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో పాఠశాలల్లో విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారాన్ని కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు. చదువుతో పాటు సంస్కారం, దేశ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను కూడా ఉపాధ్యాయులు బోధించాలని అన్నారు. రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని, 2,500 మంది విద్యార్థులకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించబోతున్నామని తెలిపారు. విద్యతోనే సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచ్ గౌతమి వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ రాజలింగం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ముఖీద్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సురేందర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు, గ్రామ, మండల నాయకులు, సర్పంచులు, అధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.